సంక్షేమం, అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి
- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి


ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా దువ్వూరు మండలంలో మొదటి రోజు దాసరిపల్లె, నీలాపురం, సుగాలితాండలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయా అని గ్రామస్తులను ఎమ్మెల్యే అడుగగా జగనన్న ప్రభుత్వంలో మా అందరికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ వంద శాతం అమలు చేశామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ వైఎస్సార్‌సీపీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రజలెప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్‌ను మళ్లీ సీఎంను చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

రఘురామిరెడ్డికి ఘన స్వాగతం

ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కానాల ఓబుళరెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు బొంతపల్లె వెంకటసుబ్బారెడ్డి, కోగటం వీరారెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఓబుళరెడ్డి, సంగన హరినాథరెడ్డి, పీవీ రమణయ్య నాయుడు, సయ్యద్ అతావుల్లా, జెర్రి హరికృష్ణ, తుమ్మల మస్తాన్, చిన్నా, శ్రీకాంత్, స్థానిక నాయకులు నాయినేని రమేష్, ముదుమాల శివశంకర్‌రెడ్డి, మారెళ్ల రాజశేఖరరెడ్డి, మహానందరెడ్డి, పద్మనాభరెడ్డి, సర్పంచ్‌లు పల్లె రామయ్య, మంచాల రాజగోపాల్‌రెడ్డి, మాబుషరీఫ్, సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు చిన్నశింగనపల్లెలో ఎన్నికల ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని చిన్నశింగనపల్లె గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి శనివారం ఉదయం 6 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల సచివాలయ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సంక్షేమ పాలనకే ప్రజలు పట్టం కడతారు

ఖాజీపేట: సీఎం జగన్‌కు ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. రావులపల్లె గ్రామంలో నాయకుల ఆహ్వానం మేరకు చల్లా నాగేశ్వర్‌రెడ్డి, పోలు ఓబుల్‌రెడ్డి, పోలు నారాయణరెడ్డి, పోలు సూర్యనారాయణరెడ్డి, బీచువారిపల్లెలో గంగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఖాజీపేట టౌన్‌లో మాజీ కేసీకెనాల్ ప్రాజక్టు కమిటీ అధ్యక్షుడు డీఎల్ శ్రీనివాసులరెడ్డి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమ ధ్యేయంగా సీఎం జగన్ పనిచేశారని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. టీడీపీ నాయకుల మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలకు అండగా నిలిచిన సీఎం జగన్‌నే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ కనపర్తి సుబ్బారెడ్డి, సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ సర్పంచ్ గురురెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మైనార్టీ నాయకుడు బనగానిపల్లె మహబూబ్ బాషా, తవ్వారిపల్లె అమరేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

తప్పులు చేస్తూ.. మాపై నిందాలా?


విలేకరులతో మాట్లాడుతున్న వెంకటాద్రిస్వామి

బ్రహ్మంగారిమఠం: వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి మరణానంతరం ఆయన రెండవ భార్య మారుతీ మహాలక్షుమ్మ తమపై నిందలు వేయడం ఆశ్చర్యంగా ఉందని వసంత వేంకటేశ్వరస్వామి మొదటి భార్య పెద్ద కుమారుడు వెంకటాద్రిస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బి.మఠంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'మఠాధిపతి శివైక్యం చెందితే ఆయన స్థానంలో ఆనవాయితీగా పెద్ద కుమారుడిని మఠాధిపతి చేయాలి. మా తల్లి మృతి చెందడంతో మా నాన్న మఠాధిపతి పదవి కోసం రెండవ వివాహం చేసుకున్నారు. రెండవ భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మఠాధిపతి మరణానంతరం ఆ పదవి నాకు దక్కాలి. అయితే మా చిన్నమ్మ ఆమె మొదటి కుమారుడు మైనర్ అయినా వీలునామా ప్రకారం తన కుమారుడే తదుపరి మఠాధిపతి అని ప్రచారం చేస్తున్నారు. ఎండోమెంట్ అధికారులు, కందిమల్లాయ్యపల్లె గ్రామస్తులు, వివిధ మఠాలకు చెందిన పీఠాధిపతులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా పంటించుకోకుండా ఆమె హైకోర్టును ఆశ్రయించారు. మేము కూడా ఎండోమెంట్, ధార్మిక పరిషత్ విధాలను అనుసరించి కోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. మఠాధిపతి నియామక వ్యవహారంపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయి. దీంతో ఏసీ స్థాయి అధికారిని దేవాదాయశాఖ బి.మఠంకు పిట్‌పర్సన్‌గా నియమించడంతో పాలనా వ్యవహారాలు జరుగుతున్నాయి' అని వెంకటాద్రిస్వామి తెలిపారు.

ఆరోపణలు చేయడం సరికాదు

మఠాధిపతి లేకుండా మహానివేదన మందిరంలో ఎవరూ ఉండకూడదని 1968లో ఎండోమెంట్‌కు మా పూర్వీకులకు జరిగిన జిల్లా కోర్టు వాదనలు జరిగాయని వెంకటాద్రిస్వామి తెలిపారు. మఠాధిపతి నియామకం వరకు మహానివేదనమందిరంలో ఎవరూ ఉండకూడదని, అక్కడ ఉన్నవారు ఖాళీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. అయినా మా చిన్నమ్మ అక్కడే ఉన్నారని తెలిపారు. పిట్‌పర్సన్ ఆదేశాలమేరకు మేనేజర్ మహానివేదన మందిరంలో ఉండకూడదని చెబితే వారిపై కూడా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అక్కడికి వెళ్లకపోయినా తమపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు.

అన్నిదానాల కన్నా రక్తదానం గొప్పది

వేంపల్లె : నేటి సమాజంలో అన్ని దానాలకన్నా రక్తదానం ఎంతో గొప్పదని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ ఎం.రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్సీపీ కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్ఎంఎస్ వీధిలో ఖాన్‌కారిస్తా, బోగా పార్వతమ్మ ఛారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఆ సంస్థల సభ్యుల సహకారంతో దాదాపు 120 మంది యువకులు ముందుకువచ్చి రక్తదానం చేశారు. యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఏపీ సివిల్‌సప్లై డైరెక్టర్ షబ్బీర్‌వలి, హజ్‌కమిటీ డైరెక్టర్ మునీర్, మానవత చైర్మన్ చక్రపాణిరెడ్డి, షాదీఖాన కమిటీ చైర్మన్ షేక్షావలి ఎంపీటీసీ పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు అన్నవరంలో ఆరోగ్య సురక్ష శిబిరం

చాపాడు: మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో శనివారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డా.రాజేష్‌కుమార్ తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అన్నవరం గ్రామ పరిధిలోని ప్రజలందరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం


కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఎస్ఐ నాగప్రసాద్

రాజుపాళెం: ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎస్ఐ తులసీ నాగప్రసాద్ స్పష్టం చేశారు. ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల్లో అవాంఛనీయమైన ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని పగిడాల, పర్లపాడు, అర్కటవేముల, చిన్నశెట్టిపల్లె గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. రాజకీయ నాయకులు ఎలాంటి సమస్యలు సృష్టించకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు పి.సుబ్బారెడ్డి, సిద్దయ్య, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నారు.

దస్తులు పంపిణీ


దివ్యాంగుడికి దస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు: స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం మహమ్మద్ అయాన్ తన పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల సేవా సొసైటీ కన్వీనర్ అఫ్జల్, కార్యదర్శి రషీద్, చలపతిరావు, యదార్థుడు, ముబారక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వేయడం మన బాధ్యత


ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న బీఎల్ఓ విజయకుమార్

గోపవరం: ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని గోపవరం పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ అధికారి ఎస్.వి జయకుమార్ సూచించారు. శుక్రవారం పెద్ద గోపవరంలో ఓటర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యత అని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఓటు ప్రాముఖ్యతను వివరించారు. స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

సెలవు దినాల్లోనూ బిల్లులు చెల్లించవచ్చు

గోపవరం: ఈ నెల 31న ఆదివారం సెలవు దినం రోజు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సౌకర్యం కోసం సెలవు దినం కూడా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యథావిధిగా పనిచేస్తున్నాయన్నారు. వినియోగదారులు తమ బిల్లులను చెల్లించి సంస్థ ఆర్థిక పురోగతికి తోడ్పడాలని కోరారు.

ఘనంగా మండల పూజ

వేముల : పెర్నపాడు గ్రామంలోని శ్రీ రామాలయంలో శుక్రవారం మండలపూజ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో రూ.1.50 కోట్లతో నూతనంగా శ్రీ రామాలయం నిర్మించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 20వ తేదీన సీతారామలక్ష్మణసమేత ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహాలను ప్రతిష్ఠించి 41 రోజులు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, మండల కన్వీనర్ నాగెళ్ల సత్యప్రభావతమ్మ, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పూజ సందర్భంగా పురోహితులు హోమం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేరు


ప్రచారంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ

పోరుమామిళ్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో పోరాడేందుకు రాష్ట్రంలో అన్ని పార్టీలు ఏకమయ్యాయని, చిత్తశుద్ధి లేని పార్టీలు కూటమిగా ఏర్పడినా వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఆపలేవని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని తంబాబావివీధి, మూలవీధి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. ఆయన ప్రజలను మభ్యపెట్టేందుకు అబద్ధాలు చెపుతున్నారని విమర్శించారు. జగనన్న చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే పథకాలు కొనసాగుతాయని, రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీలు సీఎం బాషా, రాజశేఖర్, సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జేసీఎస్ కన్వనర్ రమణారెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, ఎంపీటీసీలు ఇస్సాక్, గురప్ప, జిల్లా విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు చాపాటి సాయినారాయణరెడ్డి, పార్టీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, హబీబ్, మణి, షరీఫ్, నాయుడు, నారాయణ, రాము, కృష్ణ, ఓబయ్య, వీరయ్య, జనార్దన్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, యువనేత గిరిప్రణీత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకు ఏం చేశారో చెప్పండి

చంద్రబాబుకు ఎమ్మెల్యే రాచమల్లు బహిరంగ లేఖ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు: టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఎమ్మెల్యే రాచమల్లు శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2019 ఎన్నికల తర్వాత మా ఊరుకు వస్తున్నందుకు స్వాగతం పలుకుతున్నామన్నారు. శనివారం చంద్రబాబు ప్రొద్దుటూరుకు వస్తున్న సందర్భంగా తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధిని వివరించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ కూడా టీడీపీ నాయకుడే ఉన్నారన్నారు. మీ ప్రభుత్వంలో అన్నదాతలు కరువు కాటకాలతో ఇబ్బందులు పడ్డారన్నారు. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న చేనేత కార్మికులకు ఏం చేశారని ప్రశ్నించారు. అభివృద్ధి నిరోధకుడుగా ముద్రపడిన టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి 25 ఏళ్లు అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని బహిరంగ సభలో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన కూరగాయల మార్కెట్ ఆధునీకరణకు ప్రయత్నించలేదని, గాంధీ పార్కు అధ్వానంగా ఉన్నా పట్టించుకోలేదని విమర్శించారు. పట్టణంలో మురుగు నీటి కాలువల సమస్యకు ఎందుకు పరిష్కరించలేదని నిలదీశారు. సమావేశంలో రాజుపాళెం ఎంపీపీ మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూడండి

ప్రొద్దుటూరులో జరుగుతున్న అభివృద్ధిని టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు కళ్లప్పగించి చూడాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ నూకా నాగేంద్రారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 నుంచి 2024 వరకు జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు లెక్కలతో సహా వివరిస్తున్నానన్నారు. టీడీపీ అభ్యర్థి వరదరాజులరెడ్డి అభివృద్ధి చేయలేదని మాట్లాడుతున్నారని విమర్శించారు. రూ.10 కోట్ల అభివృద్ధి పనులు కూడా చేయలేదని వరదరాజులరెడ్డి, ఆయన కుమారుడు కొండారెడ్డి చెబుతున్నారని పేర్కొన్నారు. రూ.56 కోట్లతో వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజీ పనులను దాదాపు పూర్తి చేశామని తెలిపారు. రూ.150 కోట్లతో తాగునీటి పథకం పనులను పూర్తి చేసి ప్రజలకు నీటిని అందిస్తున్నామన్నారు. పట్టణంలో నాలుగు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను నిర్మించామని తెలిపారు. అమృతానగర్‌లో రోడ్లు, కాలువలు నిర్మించి అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొవ్వూరు రమేష్ రెడ్డి, కోట వీధి రమేష్, పట్టణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కిశోర్ కుమార్, రాజేంద్ర, అగస్త్యేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాతమార్కెట్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, టౌన్ బ్యాంకు చైర్మన్ కుమార్ రెడ్డి, స్టాంప్ రైటర్ కొండారెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి, సయ్యద్, ఖాదర్, నిచ్చెనమెట్ల కిశోర్, వెంకటేష్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజాదరణ కోల్పోయిన చంద్రబాబు


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు: ప్రజాదరణ లేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ షో నిర్వహిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి విమర్శించారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సత్తా ఉంటే లక్షలాది మందితో నిర్వహించిన మేమంతా సిద్ధం సభల్లాగా ఊరి బయట వేదికను ఏర్పాటు చేసి బహిరంగ సభ నిర్వహించాలని సవాల్ విసిరారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన ఎందుకు ప్రజాదరణ కోల్పోయారన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్రకు కూడా 25 వేల మంది వచ్చారని తెలిపారు. 84 ఏళ్ల వృద్ధుడు వరదరాజులరెడ్డి ఈ విషయాన్ని ఆలోచించాలని కోరారు. లక్షల మందితో జగన్ నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో జనాలు లేరని విమర్శించిన వరద రోడ్ షోలు ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. సమావేశంలో తొగటవీర క్షత్రియ సేవా సంఘం అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, కసిరెడ్డి మహేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

రేపటి నుంచి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం

సింహాద్రిపురం : ఈనెల 31వ తేదీన ఆదివారం నుంచి కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటలకు భానుకోట శైవక్షేత్రంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం అహోబిలాపురం, రావులకొలను గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్

చింతకొమ్మదిన్నె : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతిగా పనిచేస్తున్న సి. వెంకటసుబ్బయ్యకు వేలూరులోని వీఐటీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. వేలూరు వీఐటీ విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ కె.గోవింద్ పర్యవేక్షణలో ఇన్హెన్సింగ్ ది నెట్ వర్క్ పర్ఫార్మెన్స్ బై ఏ వ్యాల్యువేటింగ్ మల్టీ కాన్స్టంట్ ఫర్ వీలైబుల్ క్వాలిటీ ఆఫ్ సర్వీసింగ్ రౌటేట్ ఇన్ మొబైల్ హార్డ్ హాక్ నెట్వర్క్ ఫర్ హెల్త్ కేర్ సిస్టం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను గౌరవ డాక్టరేట్ లభించిందన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


స్వామివారికి పూలంగిసేవ నిర్వహిస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్: మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీ లక్ష్మీపాళెం గ్రామంలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. 11 రోజుల పాటు వైభవంగా జరిగిన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు స్వామివారిని రంగనాయకుల అలంకారంలో అలంకరించి పూలంగిసేవ నిర్వహించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భరద్వాజ్, ఆలయ కమిటీ చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు కామసముద్రం హర్షబాబు, మెంటా చంద్రయ్య, పెద్ద వీరయ్య, రమణమ్మ, లక్షుమ్మ, సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, చిన్నగురవయ్య, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ రావాలి

జమ్మలమడుగు : రాష్ట్రంలో ముస్లింలకు రిజర్వేషన్లు కొనసాగాలంటే తిరిగి అధికారంలోకి వైఎస్సార్‌సీపీ రావాలని హజ్ కమిటీ చైర్మన్ బద్వేలు గౌస్‌లాజం తెలిపారు. శుక్రవారం జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా సాదిక్‌పాషా ఖాద్రీ, ఆస్థానయే గౌసియా పీఠాధిపతి సయ్యద్‌షా గౌస్‌పీరా ఖాద్రీలను కలసి అనంతరం కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. ముస్లిం మైనార్టీలకు అసరాగా నిలవడంతోపాటు, రాజకీయంగా శాసనసభలో మైనార్టీలకు అవకాశం కల్పించిన ఏకైక నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక ముస్లింలను కలిసి వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలంటూ విన్నవించారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

- ఎమ్మెల్యే డాక్టర్ సుధ
- భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

బద్వేలు అర్బన్ : క్రీస్తు మార్గం సర్వమానవాళికి అనుసరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని ఐలమ్మకాలనీలో నిర్వహించిన గుడ్‌ఫ్రైడే వేడుకల్లో ఆమె మాట్లాడుతూ ప్రజల పాపాలను మోసి వారికి ఉత్తమ జీవితం అందించేందుకు ఆయన సాగించిన మార్గంలో పయనించాలని సూచించారు. అలాగే పట్టణంలోని ఫాతిమా, సీఎస్ఐ, పునీత ఆంతోని, బెతెస్థ, హోసన్నా, మార్తోమా, సుందరయ్య కాలనీ బ్లెస్సింగ్ ప్రార్థనా మందిరాలతో పాటు వీరప్పల్లె పంచాయతీ కొత్త చెరువులోని పురాతన ప్రార్థనా మందిరంలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ మెంబర్ ముంతాజ్, కౌన్సిలర్లు వెంకటకృష్ణ, చెన్నకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి ప్రార్థనలు

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకునే పర్వదినాల్లో ఒకటైన శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అన్ని చర్చిలలో కన్నీటి ప్రార్థనలు చేశారు. స్థానిక గోకుల్ నగర్‌లోని ఎస్‌పీజీ–2 చర్చిలో రెవరెండ్ కోలాటి రాజు గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జీవితం మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ఏసుక్రీస్తు త్యాగానికి గుడ్‌ఫ్రైడే గుర్తు అని, ఆయనకు శిలువ వేసిన రోజును శుభ శుక్రవారంగా చేసుకుంటారన్నారు. క్రీస్తు లోకానికి శాంతిదూతగా వచ్చారని, సర్వమానవాళి పాపపరిహారార్థం ప్రాణాలను అర్పించారన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవులు భక్తిగీతాలు ఆలపించారు. చర్చిలో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్న వారందరికి భోజనాలను ఏర్పాటు చేశారు. స్థానిక రామేశ్వరంలోని సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ డాక్టర్ ఎం.జాకోబ్ ఫ్రాంక్ ఆధ్వర్యంలో శుభ శుక్రవారం ప్రత్యేక ఆరాధన మహోత్సవం నిర్వహించారు. క్షమ, కరుణ, దయ, ఆత్మీయత, ఆదరణ, నిరీక్షణ, నిబద్ధత, పవిత్రత అలవరచుకోవాలన్నారు. గుడ్‌ఫ్రైడే ప్రాముఖ్యతను తెలిపి, అందరికి క్రీస్తు శిలువ వేయబడ్డ సమయంలో పలికిన మాటలను వారు వివరించారు. వైఎంఆర్ కాలనీలోని సీఎస్ఐ గోల్డన్ జూబ్లి చర్చి, ఎస్పీజీ-1, ఎస్పీజీ-2లతో పాటు పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఘనంగా గుడ్‌ఫ్రైడే

కాశినాయన : మండలంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వరికుంట్ల, అమగంపల్లె గ్రామాల్లో యేసు వేషధారణలో శిలువను మోసుకుంటూ పుర వీధుల్లో తిరిగారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

కలసపాడు మండలంలో..

కలసపాడు : మండలంలోని క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడేను ఘనంగా జరుపుకున్నారు. ఆర్‌సీఎం చర్చిలో ఫాదర్ కొత్తపల్లి మనోమర్ భక్తులకు దైవసందేశాన్ని అందించారు. 41 రోజులు నిష్ఠతో ఉపవాసాలు చేసి శుక్రవారంతో ముగియడంతో ఆదివారం ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు.

ఉత్సాహంగా గుడ్‌ఫ్రైడే వేడుక

రాజుపాళెం : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

చాపాడు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని చర్చిల్లో శుక్రవారం గుడ్ ఫ్రైడే పురస్కరించుకుని క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. మండలంలోని చాపాడు, పల్లవోలు, చియ్యపాడు, అల్లాడుపల్లె, విజయనగరం, చిన్నగురువళూరు, మొర్రాయిపల్లె, బద్రిపల్లె, కేతవరం, మడూరు, అన్నవరం, రాజుపాళెం, అనంతపురం గ్రామాలలోని సీఎస్ఐ చర్చీలలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మానవుల కొరకు ఏసుక్రీస్తు ప్రభువు శిలువపై ప్రాణత్యాగం చేసిన క్రమంలో ఆయన బోధించిన ఏడు ప్రవచనాలను పాస్టర్లు చర్చీలలో వివరించారు.


బద్వేలు అర్బన్: గుడ్‌ఫ్రైడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ


ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


కాశినాయన: అమగంపల్లె చర్చి వద్ద ప్రార్థనలో చేస్తున్న క్రైస్తవులు


కలసపాడు: కలసపాడులో శిలువయాగం చేస్తున్న క్రైస్తవులు


రాజుపాళెం : తొండలదిన్నెలో ఏసు శిలువను ఊరేగిస్తున్న క్రైస్తవులు